మర్పల్లి బాలికల వసతి గృహంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థినులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసిన నివాళులర్పించిన నాయకులు, అధికారులు

మర్పల్లి, నవంబర్ 26: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. కార్యక్రమంలలో హాస్టల్ వార్డెన్ తుల్జారాంగౌడ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

పరిగి: సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను తొలగించడంతోపాటు మహనీయుల ఆశయ సాధనలో తమవంతు కృషి చేస్తామని టీఎంటీఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు కె.వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి టి.నరేందర్, నాయకులు పేర్కొన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పరిగిలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివా ళు లర్పించారు. కార్యక్రమంలో టీఎంటీఎఫ్ నాయకులు బుగ్గయ్య, బుచ్చయ్య, నరసిం హరాజు, నర్సింలు, లాలయ్య, కృష్ణ, రవీందర్, సుధాకర్, భీమయ్య, అంజయ్య పాల్గొన్నారు.

వికారాబాద్: ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో కో కన్వీనర్ వెంకటేశ్, మల్లికార్జున్ వివిధ మండల కన్వీనర్లు శేఖర్, రాజారావ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్: పట్టణ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రమేశ్‌బాబు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారమే అందరికీ అన్ని రకాల అవకాశాలు దక్కుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు స్వప్న, అంబేద్కర్ సంఘాల నాయకులు సాయిలు, వెంకటయ్య, బషీర్, సాయిలు, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల కులకచర్ల మండల కేంద్రంలోని పెద్ద గేటు చౌరస్తాలో దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింహులు అధ్యక్షతన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కేజీబీవీ పాఠశాలలో ఎస్‌వో దేవి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. అంతారం గ్రామంలో ప్రధా నోపాధ్యాయులు హన్మంతు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.

దోమ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పురుషోత్తం, ఎంఈవో వెంకట్, డీటీ నర్సింహులు, డాక్టర్ రజిత, కళాశాల ప్రిన్సిపాల్ రూపాదేవి,హెల్త్ ఆఫీసర్ విజయలక్ష్మి, హెచ్‌ఈవో ప్రభులింగం, పంచాయితీ కార్యదర్శి ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం(కోట్‌పల్లి) : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులు మాక్ ఎలక్షన్ నిర్వహించారు. రాజ్యాంగం, ఎన్నికల విధి విధానాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రప్ప, మల్లేశం, యాదవ రెడ్డి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బంట్వారం: బ్యాలెట్ బాక్స్ సామగ్రిలను ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

వంద రోజులు పనిపూర్తి చేసిన కూలీలకు సన్మానం

మర్పల్లి, నవంబర్ 26: ఉపాధి హామి పథకంలో వంద రోజుల పనిదినాలు పూర్తి చేసిన కూలీలను సన్మానించినట్లు ఎంపీడీవో రాజమల్లయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీలో ఎక్కువ రోజులు పనిచేసిన వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పించాలని ఉపాధి హామి సిబ్బందికి సూచించారు. అంతకు ముందు మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ఏపీవో అంజిరెడ్డి, ఏపీఎం మధుకర్‌తో కలిసి దార్గులపల్లి గ్రామ సమీపంలో నిర్మించిన అమృత్ సరోవర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో సుశీల్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది పాల్గొన్నారు

దేశీవరిపై రైతులకు అవగాహన

దేశీవరిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

దౌల్తాబాద్, నవంబర్ 26: వాసన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా ఉన్న రైతు సహకార సంఘాల ఆధ్వర్యంలో దేశీవరిసాగు–క్షేత్ర దినోత్సవాన్ని మంగళవారం చెల్లాపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డా. రంజిత్ పుష్కార్, ఐఐఆర్ఆర్ ప్రిన్సిపాల్ డా.మహేందర్ కుమార్ దేశంలో ఉన్న వరి వంగడాల రకాలను గురించి వివరించారు. రైతులకు లాభాలు, వాటి దిగుబడి , ఉపాయోగాల గురించి వివరిచారు.కార్యక్రమంలో చిట్టిబాబు ఎంటామాలాజీ, జేసుదాసు పాథాలాజీ, అసోషియేట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, వాసన్ సంస్థ సిబ్బంది అనిల్, నర్సింహారెడ్డి, ఏపీఎం సాయన్న, దౌల్తాబాద్, దోమ, బొంరాస్‌పేట మండలాల సిబ్బంది గోపాల్, బుగ్గప్ప, నర్సింహులు, అంజి లయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు వసూళ్లు.. ఏడుగురు ట్రాన్స్‌జెండర్స్ అరెస్ట్

సిటీబ్యూరో, నవంబర్ 26(నమస్తే తెలంగాణ): కొత్తగా గృహ ప్రవేశం చేస్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని డబ్బు కోసం పట్టి పీడిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడటమే కాకుండా న్యూసెన్స్ చేస్తున్న ఏడుగురు ట్రాన్స్‌జెండర్లను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. బోయగూడకు చెందిన పప్పీ, మాదాపూర్‌కు చెందిన కుషీ చౌహాన్, మెహిని, అన్ని, యూసుఫ్‌గూడకు చెందిన అంజలీ, స్టెల్లా రాయ్, సాయి పల్లవి ఒక గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. ఎవరైనా కొత్తగా ఇల్లు కడుతున్నారంటే అంతే ఇక అక్కడకు వెళ్లి హంగామా సృష్టించి యజమాని వద్ద బలవంతంగా డబ్బులు తీసుకుంటూ న్యూసెన్స్ చేస్తుంటారు. ఇటీవల జూబ్లీహిల్స్‌లో ఇలాంటి ఘటనపై కేసు నమోదైంది. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులతో కలిసి వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ ఏడు మందిని అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపారు.

మధ్యాహ్న భోజనంపై నిర్లక్ష్యం తగదు

కోట్‌పల్లి కేజీబీవీ లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో డ్యానియల్, ఎంఈవో చంద్రప్ప తదితరులు

బంట్వారం(కోట్‌పల్లి), నవంబర్26 : మధ్యాహ్న భోజనంపై ఉపాధ్యాయులు గానీ, నిర్వాహకులు గానీ నిర్లక్ష్యం వహించడం తగదని ఎంఈవో చంద్రప్ప తెలియజేశారు. మంగళవారం కోట్‌పల్లి ఎంఆర్‌సీ భవనంలో ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశం మేరకు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు కృషి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ నాసిరకం భోజనం అందించవద్దన్నారు. ఒక వేళ అలాచేస్తే కలెక్టర్ తీవ్రంగా పరిగణించి, తగిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రధానంగా ఉపాధ్యాయులు దగ్గరుండి వంట సామగ్రి, సరకులు నాణ్యతగా ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా వంట నిర్వాహకులు సైతం స్వచ్ఛత పాటిస్తూ భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. ప్రతిరోజు ఒకరు భోజనం రుచి చూసాకే, విద్యార్థులకు భోజనం వడ్డించాలని చెప్పారు. అనంతరం స్థానిక జడ్పీ హెచ్‌ఎస్, కేజీబీవీ పాఠశాలను సందర్శించి, అక్కడ విద్యార్థులకందించే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో పాటు భోజనం చేశారు. కార్యక్రమంలో సీపీవో అశోక్, ఎంపీడీవో, డ్యానియల్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవి పాఠశాల ఎస్‌వో పల్లవి పాల్గొన్నారు.

కొడంగల్: మధ్యాహ్న భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని, విద్యార్థుల ఆరోగ్యాల మేరకే ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందించే విధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎంపీడీవో ఉషశ్రీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దనంది గామ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనానికి వినియోగించే బియ్యంతో పాటు సరుకులు నాణ్యత పాటించాలని, వంట వండే క్రమంలో అదేవిధంగా వడ్డించే విషయంలో పూర్తి శుభ్రత పాటించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన వడ్డింపుపై అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: విద్యార్థులకు గుణ్మాక విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తాండూరు తహసీల్దార్ తారాసింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని అంతారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు.

కూరగాయాలు, పప్పు, బియ్యం సమపాళ్లలో విద్యార్థులకు అందించేలా చూడాలన్నారు. అదే విధంగా ఉపాధ్యాయులు తరగతి గదిలోని విద్యార్థులందరికీ చదవడం, రాయడం వచ్చి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్యగౌడ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

షీ టీంపై విద్యార్థునులకు అవగాహన

కరణ్‌కోట జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం బృందం

తాండూరు రూరల్, నవంబర్ 26 : విద్యార్థినుల పట్ల అసభ్యంగా వ్యవహరించే వారి గురించి వెంటనే షీ టీంకు సమాచారం ఇస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని షీ టీం ఇన్‌చార్జి శేఖర్ అన్నారు. మంగళవారం తాండూరు మండలం, కరణ్‌కోట జడ్పీహెచ్‌ఎస్, సీసీఐ కాలనీలోని డీఏవీ పాఠశాలల్లో షీ టీం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్, గం జాయి వంటి వ్యసనాలకు గురికా కుండా ఉండాలన్నారు. బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. మానవ అక్రమ రవాణా చేసే వారిపై చట్టపరంగా చర్యలుం టాయన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పరిగి: సమాజంలో జరుగుతున్న నేరాలు, శిక్షలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రతి పాఠశాల, కళాశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పరిగి డివిజన్ షీ టీం ఇన్‌చార్జి నర్సింహులు తెలిపారు. మంగళవారం పరిగి మండలం జాఫర్‌పల్లి మోడల్ స్కూల్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే వెంటనే సమాచారం అందించాలని, వారి ఆట కట్టిస్తామన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, సీసీ కెమెరాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, బ్యాంకింగ్, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మీ, వికారాబాద్ కళాబృందం ఇన్‌చార్జి అశోక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని పకడ్బందీగా చేపట్టాలి

దోమ, నవంబర్ 26: ప్రతీ గ్రామ పంచాయతీలోని నర్సరీల్లో మొక్కల పెంప కాన్ని సమర్థ వంతంగా నిర్వహించేందకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో మహేశ్‌బాబు అన్నారు. మండల పరిధిలోని శివారెడ్డిపల్లి, మల్లేపల్లి గ్రామ పంచాయితీలలో 2024–25 సంవత్సరానికి గాను 12 వేలు, పది వేల మొక్కల పెంపకానికి సంబంధించిన కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయిలో మొక్కల పెంపకాన్ని చేపట్టి మొక్కలు నాటే సమయానికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్,ఏపీవో దస్తయ్య, ఈసీ వీరేంద్రబాబు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మల్లేపల్లి మాజీ సర్పంచ్ అంజిలయ్య, నాయకులు, చెన్న కిష్టయ్య,జోగు నర్సింహులు, గుణవర్ధన్, నర్సింహులు, మొగులయ్య పాల్గొన్నారు.

కామునిపల్లిలో నూతన నర్సరీ ఏర్పాటు

నర్సరీ గురించి నిర్వాహకులకు, గ్రామస్తులకు తెలియజేస్తున్న పంచాయతీ కార్యదర్శి సుమలత

కులకచర్ల, నవంబర్ 26 : మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో నూతన నర్సరీని ఏర్పాటు చేసి నర్సరీ నిర్వహణకు కావల్సిన మట్టిని కొట్టించారు. నర్సరీలో ఉండాల్సిన మొక్కల వివరాల గురించి గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమలత పంచాయతీ సిబ్బందికి, గ్రామస్తులకు, నిర్వాహకులకు తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే నర్సరీని నిర్వాహకులు సక్రమంగా నిర్వహించి మొక్కలను పెంచాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, మోర వెంకటేశ్, పాల రఘునాథ్‌రెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికుడి ప్రాణం ఖరీదు రూ.6.50లక్షలు

నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి పడి కార్మికుడి మృతి

రాజీ కుదిర్చిన మధ్యవర్తులు

రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో కన్నీరుమున్నీరవుతున్న మృతుడి తల్లి, భార్యాపిల్లలు

బండ్లగూడ, నవంబర్ 26: ఓ భవనం నిర్మాణంలో పని చేస్తున్న ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. దీంతో మృతుడి తల్లి, భార్య పిల్లలు రోడ్డున పడ్డారు. మధ్యవర్తులు అతడి ప్రాణానికి వెల కట్టి చేతులు దులుపుకున్నారు. దీంతో వారు కన్నీరుమున్నీరై పోలీస్టేషన్‌లో రోదిస్తూ కనిపించారు. ఏం జరిగిందని వారిని కదిలించగా.. అసలు విషయం తెలిసింది. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణ్‌పేట్ జిల్లా దామరగిద్ద మండలం కనుకుర్తి గ్రామానికి చెందిన నర్సింహులు(28), సంతోష దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పదేళ్ల కిందట కాళీమందిర్ ప్రాంతానికి వలస వచ్చి స్థానికంగా కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. కాగా, నర్సింహులు సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవానీ కాలనీలో ఓ భవనం నిర్మాణంలో పని వెళ్లాడు. గోవా కట్టెలు కడుతుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో స్థానికులు ఓ ఆస్పత్రికి తరలించగా.. అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాజీ కుదిరిచ్చిన మధ్యవర్తులు..

నర్సింహులు మృతి చెందడంతో ప్రమాదం జరిగిన ఇంటి యజమాని తరపున మధ్యవర్తులు రంగంలోకి దిగారు. మృతుడి కుటుంబీకులను మభ్యపెట్టి పలు దఫాలుగా చర్చలు జరిపి రూ.6లక్ష 50వేలకు ఒప్పించారు. ఇందులో భాగంగానే కొంత నగదు మంగళవారం చెల్లించి మిగతాది పలు దఫాలుగా చెల్లించేందుకు ఒప్పించినట్లు మృతుడి కుటుంబీకులు తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న నర్సింహులు మృతి చెందడంతో మంగళవారం రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో అతడి భార్య, తల్లీపిల్లలు, కుటుంబీకులు కన్నీటిపర్యంతమయ్యారు.

66 మంది పోకిరీల అరెస్టు

సిటీబ్యూరో, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): మహిళలు, బాలికలను వేధిస్తున్న 66 మంది పోకిరీలను అరెస్ట్ చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. వేధింపులపై బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఆయ సూచించారు. బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు, మెట్రోస్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయి ఆపరేషన్లు చేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఈ 15 రోజుల్లో కమిషనరేట్ పరిధిలో పట్టుబడ్డ 66 మందికి షీటీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ నేతృత్వంలోని ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ ఆఫీస్‌లోని ఉమెన్ సేఫ్టీ వింగ్ కార్యాలయంలో వారి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో ఆరుగురిపై క్రిమినల్ కేసులు, 10 మందిపై పెట్టీ కేసులు నమోదు చేశామని, మిగతా వారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు వెల్లడించారు.

నేడు వాహనాల వేలం

బండ్లగూడ, నవంబర్ 26 : శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమ మద్యంతోపాటు వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి వేలం వేయనున్నట్లు ఇన్‌స్పెక్టర్ జి.దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

చిట్టీల పేరుతో రూ.2.79 కోట్లు మోసం

నిందితుడి అరెస్టు

సిటీబ్యూరో, నవంబర్ 26(నమస్తే తెలంగాణ): చిట్టీల పేరుతో భారీగా డబ్బులు వసూళ్లు చేసి మోసానికి పాల్పడిన చిట్టీల నిర్వాహకుడిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు మంగళవారం అరెస్ట్ చేశారు. డీసీపీ కె.ప్రసాద్ తెలిపిన కథనం ప్రకారం... చందానగర్‌కు చెందిన అప్పంపల్లి సూర్యప్రతాప్‌రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ చిట్స్‌ను ఇంట్లోనే 14 ఏండ్లుగా నిర్వహిస్తున్నాడు. స్థానికంగా అందరికీ నమ్మకం కుదిరిం. దీంతో రూ.లక్ష, రూ.2లక్షలు, రూ.5 లక్షలు, రూ.10లక్షలు, రూ.25లక్షల చిట్స్ వేస్తూ కమీషన్ మాత్రమే తీసుకుంటూ పేరు తెచ్చుకున్నాడు. ఇంతలో 80 మంది నుంచి రూ.2,79,57,438 డబ్బు చిట్స్ పేరుతో వసూలు చేసి ఇటీవల ఎవరికీ చెప్పకుండా ఇల్లు ఖాళీ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అతడి గురించి ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బాధితులు పక్కా ప్లాన్‌తో మోసం చేశాడని గ్రహించి సైబరాబాద్ ఈఓడబ్ల్యూ విభాగంలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని ఏసీపీ మురళీకృష్ణ నేతృత్వంలోని బృందం దర్యాప్తు జరిపింది. నిందితుడు సూర్యప్రతాప్‌రెడ్డిని కర్మాన్‌ఘాట్‌లో అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం

విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఇంద్రాసేనరెడ్డి

మర్పల్లి, నవంబర్ 26: వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమని మర్పల్లి ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ ఇంద్రాసేనారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడితే వచ్చే పరిణామాలను వివరించారు. అలాగే పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింగ్‌రావు, హెల్త్ సూపర్‌వైజర్ అమరేశ్వరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

ఓటు హక్కుపై అవగాహనకు 2కే రన్

కులకచర్ల, నవంబర్ 26 : చౌడాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో యువకులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించేందుకు 2కే రన్ నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్ఐ లింగయ్య తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటుహక్కు ప్రధానమైనదని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

పరిగి, నవంబర్ 26: స్వీప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరిగి పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. పరిగి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి 2కే రన్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ ఆర్‌డీవో వాసుచంద్ర మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఆర్ఐలు దివ్య, నవీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో కార్మికుడి ఆత్మహత్య

పరిగి, నవంబర్ 26: జీవితంపై విరక్తితో ప్లైవుడ్ కంపెనీలో పనిచేసే ఓ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పరిగి మండల పరిధిలోని మాదారం సమీపంలోని పవన్ ప్లైవుడ్ కంపెనీలో జరిగింది. ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నత్ జిల్లా నవ్వేనగర్‌కు చెందిన మోహిత్‌కుమార్ గత 20 రోజుల నుంచి మాదారం సమీపంలోని పవన్ ప్లైవుడ్ కంపెనీలో కూలీ పని చేసి జీవిస్తున్నాడు. మోహిత్‌కుమార్ ఉత్తరప్రదేశ్‌లో ఉన్నపుడు ఒక మైనర్ అమ్మాయికి సంబంధించిన కేసులో సుమారు 2 సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించి బయటకు వచ్చాడు. అందుకుగాను డబ్బులు చాలా ఖర్చయ్యాయి. మాదారం కంపెనీకి వచ్చిన తర్వాత మోహిత్‌కుమార్ ఎవరితో పెద్దగా మాట్లాడకుండా ఒంటరిగా ఉంటూ మద్యం తాగుతుండేవాడు. 25వ తేదీ రాత్రి సైతం ఆయన బయటకు వెళ్లి మద్యం తెచ్చుకొని తాగాడు. అనంతరం గదిలో శాలువాతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదే కంపెనీలో పనిచేస్తున్న అతడి తమ్ముడు సుహిత్‌కుమార్ రాత్రి 10 గంటల సమయంలో గది దగ్గరకు వెళ్లి తలుపులు కొట్టగా తీయలేదు. తలుపు పక్క నుంచి చూడగా వేలాడుతూ కనిపించాడు. వెంటనే తలుపులు బద్దలు కొట్టి చూడగా అప్పటికే మోహిత్‌కుమార్ మృతిచెంది ఉన్నాడని, తన అన్న మృతిపై ఎలాంటి అనుమానం లేదని తమ్ముడు సుహిత్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కులకచర్ల, నవంబర్ 26 : చౌడాపూర్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన పానుగంటి కుంటి లక్ష్మయ్య మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తన అనుచరుల ద్వారా మృతుడి కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పరిగి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఉంటారని కులకచర్ల మాజీ జడ్పీటీసీ రాందాస్‌నాయక్ తెలిపారు. ఆయన ఆదేశాలమేరకు వారి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పడంతో పాటు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నర్సమ్మానర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, గ్రామస్తులు హన్మయ్య, బాలకిష్టయ్య, నర్సింహులు, లక్ష్మయ్య, రమేశ్, వెంకటేశ్‌పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Polevoni Ashok S/o Polevoni Bhimappa, age 27 years, Occ: Business, R/o H.No.9-19, Gundmal Village, Doulthabad Mandal, Vikarabad Dist., **Applicant / Borrower,** Polevoni Aravind S/o Polevoni Bhimappa, age 19 years, Occ: Business, R/o H.No.9-19, Gundmal Village, Doulthabad Mandal, Vikarabad Dist., **Co-Borrowers/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తి తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot admeasuring 242.00 Sq.Yrds out of Sy.No.711/A/2 situated at Doulthabad Village & Mandal, Vikarabad Dist., Which is bounded as under: **East:** Open Land of P.Sayappa, **West:** House of Polevoni Ashok, **North:** Road, **South:** Open Land of P. Dastappa.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

PUBLIC NOTICE

Notice is hereby given to General Public that our client is intending to purchase All that land parcel admeasuring Ac. 0-2050 Guntas in Sy.no. 1334A1/1,situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH: land of Ramachandra, SOUTH : land of L.Venkateswara Reddy and Sy.no. 1334, EAST: land of Lalitha Jain and Sy.no. 1272,WEST : land of others and All that land parcel admeasuring Ac. 0-0200 Guntas in Sy.no. 1333U2/1/2, situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH: land of Chandrasekhar Reddy, SOUTH : Service road, EAST : Sy.no. 1272,WEST : land of Srinivas Yadav and All that land parcel admeasuring Ac. 0-2800 Guntas in Sy.no. 1334A,situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH: land of G. Laxmamma, SOUTH : land of Chandrasekhar Reddy,EAST: land of Lalitha Jain and Sy.no. 1272,WEST : land of others and All that land parcel admeasuring Ac. 0-1050 Guntas in Sy.no. 1334A2/1, situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH: land of L.Venkateswara Reddy and Sy.no. 1334, SOUTH: land of Chandrasekhar Reddy ,EAST: land of Lalitha Jain and Sy.no. 1272 WEST: land of others and All that land parcel admeasuring Ac. 0-2000 Guntas in Sy.no. 1334A,situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH : land of L.Venkateswara Reddy, SOUTH : land of Darangula Ramacandra, EAST: land of Lalitha Jain and Sy.no. 1272, WEST : land of others and All that land parcel admeasuring Ac. 0-2000 Guntas in Sy.no. 1334A,situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH: land of L.Venkateswara Reddy, SOUTH : land of Darangula Ramacandra, EAST : land of Lalitha Jain and Sy.no. 1272, WEST : land of others and All that land parcel admeasuring Ac. 0-0800 Guntas in Sy.no. 1333U1/1/1/1, situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH: land of Chandrashekar Reddy,SOUTH : land of Darangula Ramacandra, EAST : land of Lalitha Jain and Sy.no. 1272, WEST : land of others and All that land parcel admeasuring Ac. 0-0250 Guntas in Survey no. 1333U2/1/1/1, situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy Dist. and is bounded by NORTH: land of D. Ramachandra, SOUTH : land of V.Chandrashekar Reddy, EAST: land of Lalitha Jain and Sy.no. 1272, WEST : land of others and All that land parcel admeasuring Ac. 0-0976 Guntas in Sy.no. 1334A2/1, situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded NORTH: land of L.Venkateswara Reddy, SOUTH : land of V.Chandrashekar Reddy, EAST : land of Lalitha Jain and Sy.no. 1272, WEST : land of others and All that land parcel admeasuring Ac. 0-0250 Guntas in Sy.no. 1333U1/1/1/1, situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH: land of V. Chandrashekar Reddy,SOUTH : land of V.Chandrashekar Reddy, EAST: land of Lalitha Jain and Sy.no. 1272,WEST : land of others and All that land parcel admeasuring Ac. 0-0300 Guntas in Sy.no. 1333U1/2, situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by, NORTH: land of Srinivas and Mallesh,SOUTH : land of Venkateswara Reddy, EAST: land of Lalitha Jain and Sy.no. 1272, WEST: land of Srinivas Yadav and All that land parcel admeasuring Ac. 0-0800 Guntas in Sy.no. 1333U2/1/1/1, situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH: land of V. Chandrashekar Reddy, SOUTH : land Sy.no. 1333 and 1334, EAST : land of Lalitha Jain and Sy.no. 1272, WEST : land of others and All that land parcel admeasuring Ac. 0-0800 Guntas in Sy.no. 1334A, situated at situated at Nandigama Village, Nandigama Mandal, Ranga Reddy District and is bounded by NORTH: land of V. Chandrashekar Reddy, SOUTH : land of Srinivas and Mallesh, EAST: land of Lalitha Jain and Sy.no. 1272, WEST : land of others from, Sri Lingampalli Venkateswara Reddy, Derangula Ramachandra, Sri Papillu Veera Chandra Sekhar Reddy. Any person having or claiming any right, interest, claim, demand or benefit whatsoever in respect of the Schedule Property by way of sale, exchange, mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession, lease, license, tenancy, lispendens, lien, charge, maintenance, easement or under any Agreement or Power of Attorney whatsoever or otherwise howsoever, is hereby required to notify the same in writing with documentary proof thereof to the undersigned at the address as mentioned below, within Seven (7) days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand, right or interests whatsoever in or over the Schedule Property adverse to the aforesaid owner or the same has been waived for all intents and purposes and sale shall be completed.

Sd/- **Praveen Kumar Jain,** Advocate
Advocate H. No: 14-1-18, Near Police Station Mangalhat, Hyderabad-500006. Cell: 9851609064